www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -364 గురువారం 27 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కమీషన్ల కలకలం



**కేటీఆర్ వ్యాఖ్యలపై అసెంబ్లీలోదుమారం**

**ఒళ్లు దగ్గరపెట్టుకొనిమాట్లాడాలన్న డిప్యూటీ సీఎం భట్టి**

**కేటీఆర్ క్షమాపణలు చెప్పాలనిడిమాండ్**

**కెటిఆర్ వ్యాఖ్యలనురికార్డుల నుంచి తొలగించిన స్పీకర్**

**నిరసనగా బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్**

**అసెంబ్లీ ప్రాంగణంలో బైఠాయింపు**

హైదరాబాద్ మార్చి26ప్రజావినికిడి,: శాసన స భలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపాయి. రా ష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లు చేపట్టిన పనుల్లో 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారని ప్ర భుత్వంపై కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చే శారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలు అ సెంబ్లీలో ఆ విషయంపై బహిరంగంగా చ ర్చించుకుంటున్నారని సభలో ప్రస్తావించా రు. 30 శాతం కమిషన్లు తీసుకుని బిల్లులు చేస్తున్నారని, సచివాలయం వద్ద ఆందోళనలు చేస్తున్నారన్న ఆయన మాటలపై అధికార పక్షం భగ్గుమంది. కేటీఆర్ వ్యాఖ్యల పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీ వ్రంగా స్పందించారు. నిరాధార ఆరోపణ లు చేసిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, బీ ఆర్ఎస్ సభ్యులు ఒళ్లు దగ్గరపెట్టుకుని మా ట్లాడాలని హెచ్చరించారు. బిఆర్ఎస్ సభ్యులకు వ్యతిరేకంగా సభలో కాంగ్రెస్ సభ్యు లు నినాదాల చేశారు.**మిగతాది 2లో...**

# ఉప ఎన్నికలు రావు

## బీఆర్ఎస్ హయాంలో రానివి ఇప్పుడెలా వస్తాయి?..

### శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**అప్పుడున్న రాజ్యాంగమే ఇప్పుడుంది**

**కటీఆర్, హరీశ్‌ల దుష్ప్రచారం**

**పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు..**

**వారి పోటీ తలనొప్పిగా మారింది**

**గచ్చిబౌలిలో ఓ వ్యక్తికి గతంలో ఇచ్చిన భూమిని సుప్రీంలో గెలిచి స్వాధీనం చేసుకున్నాం**

**విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేద్దాం**

**ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరం**

**ఉపాధ్యాయులతో కొట్లాడే శక్తి నాకు లేదు**

**వ్యవస్థ బలోపేతానికి సహకరించాలి: సీఎం**

హైదరాబాద్, మార్చి26ప్రజావినికిడి,: రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. వీటి నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ రమ్మీలకు ప్రచారం చేసినా, నిర్వహించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ఆన్‌లైన్ గేమ్స్ నిషేధానికి చట్టం చేసినప్పటికీ.. అమల్లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందన్నారు. గత చట్టంలో ఇటువంటి కేసులకు రెండేళ్ల వరకే జైలుశిక్ష ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. **మిగతాది 2లో...**

## భారీ సంఖ్యలో చెట్ల నరికివేత ‘హత్య’తో సమానమే



**తాజ్ ట్రాపెజియం జోన్ లో 454 చెట్లను కొట్టేయించిన వ్యాపారిపై సుప్రీంకోర్టు సీరియస్**

**ఆ చెట్లను తిరిగి పెంచడానికి కనీసం వందేళ్లు పడుతుందని వ్యాఖ్య**

**ఒక్కో చెట్టుకు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశం**

2లో.

## భూభారతితో ఎన్నికలకు వెళ్తాం

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: మార్చి26ప్రజావినికిడి,: భూ భారతిపై అసెంబ్లీలో మాటల యుద్ధం కొనసాగింది. ధరణి, భూ భారతి అం శంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ శాసనసభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భా గంగా బుధవారం సభలో ధరణి , భూ భారతి పై చర్చ ఆ సక్తికరంగా కొనసాగింది. అధికార, విపక్ష నేతల పరస్పర ఆరోపణలతో సభ దద్దరిల్లింది. బుధవారం శాసనసభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. **మిగతాది 2లో...**

## కుప్పకూలిన భవనం

**భద్రాచలంలో నిర్మాణంలో ఉన్నఆరు అంతస్తుల భవనం కూలి ఇద్దరు మృతి**

**శిథిలాల కింద మరికొంత మంది -కాపాడండి అంటూ ఆర్తనాదాలు**



భద్రాద్రి మార్చి26ప్రజావినికిడి,: భద్రాచలం పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భద్రాద్రి రామాలయానికి అతి సమీపంలో ఉన్న వీధిలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కూలి ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో నలుగురు శిథిలాల కింద ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అర్చకత్వం చేసుకునే ఓ వ్యక్తి ఈ నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం. శిథిలాలు తొలగిస్తేనే కానీ ప్రమాద తీవ్రతను చెప్పలేమని అధికారులు అంటున్నారు.**మిగతాది 2లో...**

## జుక్కల్ ని ఉన్నత పాఠశాలలో10వ తరగతి గణిత ప్రశ్నలు లీకేజ్ కలకలం



బాన్సువాడ: మార్చి26ప్రజావినికిడి,: కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గణిత ప్రశ్నలు లీకేజ్ కలకలం సృష్టించింది. గణితం ప్రశ్న పత్రంలోని 13, 14, 15, 16, 17 ప్రశ్నలను ఓ విద్యార్థి కాగితంపై రాసి వాటర్ మ్యాన్ సహకారంతో బయటకు పంపించాడని తెలిసింది. ఆ వాటర్ మ్యాన్ దానిని ఆ విద్యార్థి తండ్రికి అప్పగించగా.. అది సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఘటనపై విచారణ చేపట్టిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, అడిషినల్ ఎస్పీ నరసింహ రెడ్డి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జుక్కల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. కాగా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డిపార్టమెంట్ అధికారిని సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర



**స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు**

**మీడియాతో విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ,మార్చి26ప్రజావినికిడి,: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ’సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు.**మిగతాది 2లో...**

## బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీం

**ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి**

**బెట్టింగ్ యాప్‌ల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి**



మార్చి26ప్రజావినికిడి,: గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

**మిగతాది 2లో...**

## అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి



పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి...

చంద్రబాబు కీలక ఆదేశాలు

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

పాస్టర్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన

# కమీషన్ల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

తాము 30 శాతం క మీషన్లు తీసుకున్నట్లుగా నిరూపించాలని డి ప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కెటిఆర్‌కు సవాల్ విసిరారు. బుధవారం సభ ప్రారం భం కాగానే ముందుగా శాసన సభలో బడ్జె ట్ పద్దులపై చర్చలో భాగంగా బిఆర్ఎస్ సభ్యుడు పల్లారాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వం పని తక్కువ ప్రచారం ఎక్కువని మాట్లాడారు. దీన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి త ప్పుపట్టారు. ఇలాంటి చవకబారు మాటలు మానుకోవాలని హితవుపలికారు. ఇదే అం శంపై కేటీఆర్ జోక్యం చేసుకుని మంత్రులు ప్రతిసారీ సభ్యుల ప్రసంగాలకు అడ్డు తగలవద్దంటూనే ఈ ప్రభుత్వంలో కమీషన్లు లేకుండా పనులు జరగడం లేదని వ్యాఖ్యానించారు. మంత్రులు అంత ఎగ్జైట్ అయి మాట్లాడితే ఎలా? ప్రతిపక్షానికి ప్రభుత్వా న్ని ప్రశ్నించే స్వేచ్ఛ ఉంది. మీరు నెరవేర్చ ని హామీలు, పథకాలపైనే మాట్లాడుతున్నామని,మంత్రుల లాగే తాము కూడా రెచ్చగొట్టాలంటే ఆ పని చేయవచ్చని కెటిఆర్ అన్నారు. 30 శాతం కమీషన్లు అని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారని, 20 శాతం కమీషన్లని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. సభలో అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ దశలో కెటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. శాసనసభను, రాష్ట్రాన్ని తప్పుదోవపట్టిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. 30 శాతం కమిషన్ అంటున్న కేటీఆర్ నిరూపించాలని ఛాలెంజ్ విసిరారు. లేదంటే సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీ పాపం వల్ల బిల్లులు రాక గుత్తేదారులు ఏడుస్తున్నారని బీఆర్ఎస్ నేతలనుద్దేశించి చెప్పారు. తాము ప్రస్తుతం బిల్లుల చెల్లింపులను సరిచేస్తున్నామని వివరించారు. బిఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ వ్యాఖ్యలను స్పీకర్ ప్రసాద్ కుమార్ రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ సభ్యుల డిమాండ్‌ను తోసిపుచ్చడంతో వాళు సభ నుంచి వాకౌట్ చేసి అసెంబ్లీ ప్రాంగణంలో నిరసనకు దిగారు.

### అడ్డగోలు ఆరోపణలు చేయడం సరికాదు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కేటీఆర్ గౌరవంగా మాట్లాడుతారని తాను ఊహించానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేటీఆర్ సభనే కాదు రాష్ట్రాన్ని కూడా తప్పుదోవపట్టిస్తున్నారని, అభయహస్తం పేరుతో అడ్డగోలుగా ప్రకటనలు ఇచ్చారని కేటీఆర్ అనడం సరి కాదన్నారు. రూ.4 కోట్లు ఇచ్చి రూ.40 కోట్లు ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని పల్లా అన్నారని, తాము ప్రకటనలు ఇచ్చినట్టు పల్లా రాజేశ్వర్‌రెడ్డి చూశారా? అని ప్రశ్నించారు. నిరాధార ఆరోపణలతో పల్లా సభను తప్పుదోవపట్టించారని, 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారని కేటీఆర్ అంటున్నారన్నారు. బిఆర్ఎస్ హయాంలో రూ.40 వేల కోట్ల పనులు చేసి బిల్లులు చెల్లించలేదని, కెటీఆర్ తన ఆరోపణలు నిరూపించాలని సవాల్ చేశారు. నిరూపించని పక్షంలో కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, మైకు ఉందని అడ్డగోలు ఆరోపణలు చేయడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# ఉప ఎన్నికలు రావు

(మొదటి పేజీ తరువాయి)

ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్‌కు ప్రచారం కల్పించిన వారిని విచారించామని తెలిపారు. అయితే కేవలం ప్రచారం కల్పించిన వారిని విచారించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, అందుకే సిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకమైన భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. నేరం జరిగిన తర్వాత సర్కారు స్పందించే తీరే చాలా ముఖ్యమన్నారు. ఎంఎంటీఎస్ రైలు అత్యాచార ఘటన తెలియగానే అప్రమత్తమయ్యామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని కొందరు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ వద్ద వెటర్నరీ డాక్టర్ ఘటన, నడిరోడ్డుపై న్యాయవాద దంపతుల హత్య, సింగరేణి కాలనీలో చిన్నారిపై హత్యాచారం, జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతిపై రేప్ లాంటి ఘటనలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. 2020లో అత్యాచారాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్ రేప్ ఘటనలో ఓ బీఆర్ఎస్ నేత కొడుకు ఉన్నాడని, అలాగే ఓ మంత్రి కుమారుడి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వం నేరగాళ్లపై కఠినంగా, బా?ధితులపై సానుభూతితో ఉంటుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో వ్యసనాలకు తావు లేదని, జూదం, గంజాయి, కోడి పందేలు ఇక్కడ ఇప్పుడు నడవవని స్పష్టం చేశారు. ఇక ఎమ్మెల్యేలు పార్టీ మార్పునకు సంబంధించి గతంలోని విధానాలే ఇప్పుడూ ఉన్నాయని, అదే సంప్రదాయాన్ని తామూ అనుసరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విపక్ష నేతలను చేర్చుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చిందని, తాము అలా చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు కల్పించుకుని, 'కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తారా..' అని అన్నారు. దీంతో.. కేసీఆర్ అడుగు జాడల్లో నడిస్తే తాము మడుగులో పడతామని సీఎం వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తున్నట్లు, తానే అభ్యర్థినంటూ ఒకాయన ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంచి దుస్తులు వేసుకుంటే ఆయన ఉద్యోగం ఊడుతుందని చెప్పానని, తాను చెప్పినట్లుగానే ఆయన మంత్రి పదవి పోయిందని అన్నారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, ఉపాధి, ఉద్యోగాలు, శాంతిభద్రతలు, అభివృద్ధిపైనే ఉందని చెప్పారు. బీఆర్ఎసపై తమకు ద్వేషం లేదని, కానీ.. క్షణికావేశంలో యాసిడ్ దాడులకు తెగబడినట్లుగా మాట్లాడితే నియంత్రిస్తామని అన్నారు.

### పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం..

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రచారం చేస్తూ.. పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీస్తే బీఆర్ఎసకు సంతోషమా? అని ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లే పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని, అభివృద్ధిపై ఆ పార్టీ యాసిడ్ దాడి చేస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని, అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారాలకైనా తెగబడతారని ఆరోపించారు. అధికారం లేకపోతే బతకలేమన్న ధోరణిలో ఆ పార్టీ ఉందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రతిపక్ష నేతగా జానారెడ్డి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా అధికార పక్షానికి సలహాలు, సూచనలు ఇచ్చారని, ఆయన బాటలో బీఆర్ఎస్ నడవాలని సూచించారు. సాధారణ ఎన్నికలకు మరో నాలుగేళ్ల సమయం ఉన్నా.. ఇప్పుడే ఎన్నికలు వచ్చినట్లు, తాము అధికారంలోకి రాబోతున్నామన్నట్లు బీఆర్ఎస్ కలలు కంటోందని సీఎం రేవంత్ విమర్శించారు. బీఆర్ఎసలో ఒకాయన ఉదయం ప్రెస్‌మీట్ పెడితే, మరొకరు సాయంత్రం ట్విటర్‌లో పోస్టు చేస్తాడని, వారిద్దరి (కేటీఆర్, హరీశ్‌రావు) మధ్య పోటీ తమకు తలనొప్పిగా మారిందని రేవంత్ వ్యాఖ్యానించారు. సీఎంగా తాను అందరు ఎమ్మెల్యేలకూ అందుబాటులో ఉంటానని, గజ్వేల్ ఎమ్మెల్యే వచ్చినా ఆయన సమస్యను పరిష్కరిస్తానంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తుత్తి, ఊదరగొట్టే బడ్జెట్ పెడితే రూ.4 లక్షల కోట్లు దాటేదని, కానీ.. తాము బీఆర్ఎస్ సర్కారులా కాకుండా వాస్తవికత ఆధారంగా బడ్జెట్ పెట్టామని అన్నారు.


### గచ్చిబౌలి భూమి.. బిల్లీరావు నుంచి స్వాధీనం

గచ్చిబౌలిలోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో బిల్లీరావు అనే వ్యక్తికి ఇచ్చారని, ఆ భూమిపై కేసు ఉంటే సుప్రీం కోర్టులో వాదించి తమ అధీనంలోకి తీసుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. దానిని అభివృద్ధి చేస్తామంటే బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, అర్ధరాత్రి అప్పనంగా ఎవరికీ కట్టబెట్టలేదని అన్నారు. అక్కడి భూములను అభివృద్ధి చేయాలనుకుంటే.. యూనివర్సిటీ పిల్లల్ని రెచ్చగొడుతున్నారని, కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆ భూమిలో గుంటనక్కలున్నాయని, వాటికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గచ్చిబౌలిలోని భూములకు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏం సంబంధమని సీఎం ప్రశ్నించారు. ఎక్కడ భూసేకరణ చేయాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మండిపడ్డారు. సీఎం అత్తగారి ఊరైన ఆమనగల్‌కు రోడ్లు వేస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారని, కానీ.. వారు 50 ఏళ్ల క్రితమే అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు మధ్య 11 చోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నామని, అందులో భాగంగానే ఆమనగల్ వరకు రేడియల్ రోడ్డు వస్తుందని అన్నారు. రోడ్లు, పరిశ్రమలు, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వద్దా? అని నిలదీశారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధిని కొనసాగించే చరిత్ర కాంగ్రెసకు ఉందన్నారు.

# కుప్పకూలిన భవనం

(మొదటి పేజీ తరువాయి)

శిథిలాల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధిలో అతి తక్కువ స్థలంలో ఆరు అంతస్తుల భవనం నాసిరకంగా నిర్మించడమే కారణంగా తెలుస్తోంది. నిర్మాణంలో ఉన్న ఈ భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. పాత భవనం పునాదలు మీదే ఆరు అంతస్తులు నిర్మించడంతోఈ సంఘటన చోటుచేసుకుందని తెలుస్తోంది. శ్రీపతి నేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజయ కనక దుర్గా భవాని ఆలయం, అనుబంధ భవనాన్ని గత నాలుగేళ్లుగా నిర్మిస్తూనే ఉన్నారు. మూడేళ్ల క్రితం ఈ భవన నిర్మాణానికి పంచాయతీ అధికారులు ఆటంకం తెలిపినా భవన యజమాని అధికారులను మేనేజ్ చేసి నిర్మాణం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యక్ష సాక్షుల సమాచారం ప్రకారం%ా% భవనం కూలిపోయే సమయంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని తెలిసింది. వారిలో ఒకరు తాపీ మేస్త్రీ ఉపేందర్ (40) కాగా మరో ఇద్దరు కూలీలు అని తెలుస్తోంది. అయితే, బుధవారం రాత్రి ఎనిమిది గంటల వరకు కూడా ఒక్క మృతదేహం కూడా బయటకు తీయలేదు. శిథిలాలను తొలగిస్తే ఎంతమంది మృతి చెందారనేది తెలిసే అవకాశం ఉంది. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్‌రాజు



సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి శిథిలాలు తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు.

### గతంలోనూ ఫిర్యాదులు

నాసిరకంగా, పిట్టగోడలతో బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని గతంలోనే పంచాయతీ అధికారులకు స్థానికులు అనేకసార్లు ఫిర్యాదుచేశారు. ఎన్నోసార్లు ఆందోళనకు కూడా దిగారు. చర్యలు తీసుకుంటామన్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం, మామూళ్లకు అలవాటు పడి జరుగుతున్న నిర్మాణాలను పట్టించుకోకపోవడం కారణంగా ఈ ఘటన జరిగినట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ చట్టాల ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణాలు లేవని తెలిసినా అక్రమార్కులు భద్రాచలంలో యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గ్రౌండ్, ప్లస్ 2 అంతస్తులకు మాత్రమే అనుమతి ఉండగా ఆరు అంతస్తులు ఎలా నిర్మిస్తున్నారని, అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

భద్రాచలంలో ఐటిడిఎ స్థాయి అధికారి, ఆర్‌డిఒ, ఎంఆర్ఒ ఉన్నా ఈ అక్రమ కట్టడంపై ఫిర్యాదులు అందినా ఏ ఒక్కరూ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇంత పెద్ద ఉపద్రవం వచ్చిపడిపట్లే తెలుస్తోంది. భద్రాద్రి రామాలయానికి భక్తులు ఎక్కువగా వస్తున్న దృష్ట్యా ఇక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు భారీగా పెరిగాయి. నిర్మాణ పనులు ఎలా ఉన్నా అనుమతులు లేకుండా ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మించిన, నిర్మిస్తున్న భవనాలే ఎక్కువ. వివిధ సంఘాల నాయకులు కొందరు స్థానికులతో కలిసి అక్రమ భవనాలపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు కూలిన భవనంపై కూడా ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## భారీ సంఖ్యలో చెట్ల నరికివేత 'హత్య'తో సమానమే

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడం మనిషిని చంపేయడానికి ఏమాత్రం తీసిపోని నేరమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తాజ్ ట్రాపెజియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మధురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని పేర్కొంది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది. నరికివేసిన 454 చెట్లకు సంబంధించి ఒక్కో చెట్టుకు రూ. లక్ష చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతోపాటు తాజ్ ట్రాపెజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడిని ఆదేశించింది. ఈ సందర్భంగా 2019లో ఇచ్చిన ఆదేశాలను కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రాపెజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తన తీర్పులో ఉదహరించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని బెంచ్ ఈ తీర్పు వెలువరించింది.

# భూభారతితో ఎన్నికలకు వెళ్తాం

ఒక్క కలంపోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన చట్టం ధరణి అని, ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వే స్తామని చెప్పి అలానే చేశామని సభలో స్పష్టం చేశారు. వ చ్చే ఎన్నికల్లో ధరణిని అజెండాగా తీసుకుని ముందుకు వె ళ్తూనే భూభారతి కాన్సెప్ట్‌తో ప్రజల్లోకి వెళ్తామని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధరణి' బాగుం దో..లేదో అన్న విషయంపై ఇప్పటికే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పూర్తి స్పష్టత వచ్చిందన్నారు. ధరణిలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను పల్లా రాజేశ్వర్ రెడ్డి కప్పిపు చ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత సర్కార్ ఎలా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసని, కొ త్తగా వాళ్ల భవిష్యత్తు, అభ్యున్నతిపై బీఆర్ఎస్ పార్టీ మా ట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వీఆర్ఏలు కావాలని ప్రజలే అడుగుతున్నారని, ఆ వ్యవస్థను మళ్లీ త్వరలోనే తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ వి షయంలో బిఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని అ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వీఆర్ఏ, వీఆర్వోలకు ప్రత్యేక గౌరవం ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

ధరణి ఓ దుర్మార్గమైన చట్టం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ భూములపై హక్కులు కల్పిస్తూ వస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దున్నే వాడిదే భూమి కదా..సాయుధ పోరాట నినాదమని విపక్ష సభ్యులను ప్రశ్నించారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టమే ధరణి అంటూ మండిపడ్డారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పామని అన్నారు. అనేక చట్టాలు, పోరాటాల ద్వారా వచ్చిన హక్కులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని కామెంట్ చేశారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలు మాకు అధికారాన్ని కట్టబెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

# అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలి

### పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి... చంద్రబాబు కీలక ఆదేశాలు

రాజమండ్రమార్చి26ప్రజావినికిడి,: శివారులో పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై వస్తున్న ఆరోపణలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. పాస్టర్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఈ ఘటనపై రాష్ట్రం హోం మంత్రి అనిత తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కు ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించాలని ఆదేశించారు. రాజానగరం సీఐ వీరయ్యగౌడ్ మాట్లాడుతూ రాజమండ్రి శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని... ఈ ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మరణించాడని చెప్పారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్ పై బయల్దేరిన ప్రవీణ్... అర్ధరాత్రి సమయంలో ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. రహదారి పైనుంచి ప్రమాదవశాత్తు కిందకు జారిపోయారని... వాహనం అతనిపై పడిపోవడంతో ఆయనకు బలమైన గాయాలయ్యాయని, ఈ ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉదయం 9 గంటల వరకు ఆయనను ఎవరూ గమనించలేదని తెలిపారు. మరోవైపు, ప్రవీణ్ కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాలు రాజమండ్రిలో ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు విచారణకు ఆదేశించారు.

## బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీం

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## కూన శ్రీశైలం గౌడ్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు అనంతరంపలుఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.రానున్న రోజులలో నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..


# సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో మూగబాలుడు మిస్సింగ్..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రతినిధి సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో 130 డివిజన్ సాయిబాబా నగర్ లో నివాసం ఉండే బాయమ్మ మనవడు 'చరణ్ (అలియాస్' (ప్రేమ్) వయసు 6 సంవత్సరాలు, మాటలు రావు (మూగవాడు) 24 తేదీ సోమవారం ఉదయం సమయంలో ఆడుకుంటూ ఎటో వెళ్ళిపోయాడని,ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, సూరారం పోలీసులకు తెలియజేసింది, వెంటనే స్పందించిన పోలీసు వారు చుట్టుపక్కల ఎంత వెతికినా దొరకలేదు, ఎవరైనా ఈ ఫోటోలో ఉన్న బాబును గుర్తుపడితే ఈ నెంబర్లకు ఫోన్ చేయాలని :9440690082,8712663299, సూరారం పోలీసు వారు తెలియజేశారు.

# ఆపదలో ఉన్నవారిని ఆపద్బాంధవులు మా నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

## : బిఆర్ఎస్ నాయకులు..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ ప్రాంతానికి చెందిన కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (36),రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (48) లు గత రెండు రోజుల క్రితం వారి ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (2,00,000/-), రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (2,00,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ల ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ,ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది,ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని, నిరుపేదల ఆరోగ్య బాగోగులకై చలించే మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేదల అరోగ్యపరిస్థితిపై ఎప్పుడూ ముందుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,బాలయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి,సుధాకర్, అఖిల్,రాజు, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణం చారిత్రాత్మకం..

**కొత్తూరు మాజీ ఎంపీపీ "పిన్నింటి మధుసూదన్ రెడ్డి" - కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన మధుసూదన్ రెడ్డి**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గ చరిత్రలో అత్యద్భుతంగా నిర్మించిన నందిగామ అయ్యప్పస్వామి ఆలయం చారిత్రాత్మకమని కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం నందిగామ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి హరిత తదితరు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి తన వంతు సహకారంగా 5 లక్షల రూపాయలకు పైగా నిన్ననే విరాళం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పిన్నింటి మధుసూదన్ రెడ్డి హరిత దంపతులను అయ్యప్ప భక్త సమాజం ఘనంగా సన్మానించి సత్కరించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తున్నందుకు గర్వంగా ఉందని మధుసూదన్ రెడ్డి తెలిపారు.అయ్యప్ప ఆలయం చారిత్రాత్మక కట్టడం అని ఇక్కడి ప్రాంతంలో ఇంత



పెద్ద అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించడం ఆషామాసి విషయం కాదని భక్తులు పట్టుదల కృషితో శ్రమించి ప్రతి పైసా భక్తితో కూడగట్టి స్వామివారి ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయం అని అభినందించారు. అయ్యప్ప భక్తులు నియమనిష్టలతో స్వామిని కొలుస్తూ నిర్మించిన ఈ ఆలయం చిరకాలం పదిలంగా ఉంటుందని ఈ చరిత్ర ఎన్నటికీ మర్చిపోని ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుబంధమని ఆయన కొనియాడారు. ఈ ఆలయ నిర్మాణంలో తన



కుటుంబం పాత్ర కూడా ఆర్థికంగా ఉండడం తన పూర్వజన్మ సుకృతం అని పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్ గౌడ్,మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,మాజీ సర్పంచ్ రవి నాయక్,మాజీ ఉపసర్పంచ్ లు నరసింహారెడ్డి,దశరథ్ నాయక్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,బోకుల రాజు, జయేందర్ రెడ్డి,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ పునప్రతిష్ట కార్యక్రమం..

### అయ్యప్ప దేవాలయ ముఖద్వారం (కమాన్) కి శంకుస్థాపన కార్యక్రమం

## దేవాలయ ముఖద్వారం (కమాన్) ని సొంతంగా నిర్మిస్తున్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**శ్రీ శబరిమల ఆలయ ప్రధాన పూజారి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ కంఠారు రాజి వారు తాంత్రి, శ్రీ గిరీష్ సతీష్ నాయర్ స్వాముల చేతుల మీదుగా శంకుస్థాపన..**





**ప్రజావినికిడి,(హైదరాబాద్)** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప అంటూ కార్తీక మాసంలో ఇరుముడులు కట్టుకొని, మండలం రోజులపాటు అత్యంత నియమనిష్టలతో అనుక్షణం ప్రతిక్షణం అయ్యప్ప నామస్మరణమే చేస్తూ మండలము తరువాత శబరిమల లోని అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లి ఇరుముడులు సమర్పించే అత్యంత పుణ్యప్రదమైన కార్యక్రమానికి నాంది పలికే షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఇదే నెల 22వ తేదీ నుండి ఈరోజు వరకు కొనసాగనుంది. ఈరోజు అయ్యప్ప స్వామి దేవాలయంలో గణపతి హెూమము, ఉషపూజ, అష్టబంధం, అష్టబంధ కలశం కలశము ఊరేగింపు, ప్రతిష్ఠ, కలశాభిషేకం, ప్రసన్నపూజ కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా జరగనుంది. ఇలాంటి అత్యంత ప్రతిష్టాత్మకమైన అయ్యప్ప స్వామి దేవాలయం ముఖ ద్వారం శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిగింది. ఈ ముఖద్వారా శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఇంకా ప్రత్యేకమైన విషయం ఏమిటంటే తాంత్రిక పూజలతో ప్రసన్నుడయ్యే అయ్యప్ప స్వామి దేవాలయ ముఖద్వారాన్ని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తన సొంత ఖర్చులతో నిర్మించనున్నారు. ఏదైనా దేవాలయానికి భక్తులు వెళ్లాలంటే, మరియు దేవాలయ ఉనికిని చాటి చెప్పే అత్యంత ప్రతిష్టాత్మకమైన ముఖద్వారాన్ని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తన సొంత ఖర్చులతో నిర్మించడానికి శంకుస్థాపన చేయడం పట్ల అయ్యప్ప భక్తులు సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ముఖద్వారా శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డితో పాటు శ్రీ శబరిమల ఆలయ ప్రధాన పూజారి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ కంఠారు రాజి వారు తాంత్రి, శ్రీ గిరీష్ సతీష్ నాయర్ స్వాములతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, జిల్లెల్ల వెంకటరెడ్డి, దేవేందర్ యాదవ్, జిల్లెల్ల బాల్ రెడ్డి, వంకాయలు నారాయణ్ రెడ్డి, ఈట గణేష్, %బష్ట్ర%మామిళ విట్టల్, బాతుక లక్ష్మయ్య యాదవ్, జనార్దన్ రెడ్డి, దేపల్లె అశోక్,దేపల్లె కుమార్ గౌడ్, యాదగిరి, గొర్లపల్లి అశోక్, గోవింద్ అశోక్, పట్వారి శ్రవణ్, జెట్టా కుమార్, డోలి రవిందర్, కోస్గి శ్రీను, వేణు చారి, బంటారంసుదర్శన్ గౌడ్, కుమార్ గౌడ్, జంగిలి కుమార్, చంద్రపాల్ రెడ్డి, కట్న శ్రీశైలం, బండి రాజు, కొంగరభూపాల్ బండ మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, ఎల్లారం శేఖర్ రెడ్డి, బండి రమేష్, సురేష్ గౌడ్,కొమ్ము వెంకటయ్య, శివా చారి, విశేష సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి డెఫ్ బ్యాట్మెంటన్ పోటీల్లో సత్తా చాటిన బుర్చు గోపి....

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** హైద్రాబాద్ జాతీయ స్థాయి డెఫ్ సీనియర్ ,జూనియర్, సబ్ జూనియర్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో కొత్తపేట కు చెందిన బూర్చు సురేష్, అనుష దంపతుల కుమారుడు మాస్టర్ బూర్చు గోపి బ్యాట్మెంటన్ లో జూనియర్ బాయ్స్ సింగిల్స్ అండర్ 18 లో బ్రౌంజ్ మెడల్, జూనియర్ మిక్స్ డబుల్ అండర్ 18 లో సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటాడు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన 2025 సంవత్సర ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ జాతీయ డెఫ్ సీనియర్,జూనియర్, సబ్-జూనియర్ స్పోర్ట్ ఛాంపియన్‌షిప్ లో తాను మెడల్స్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తానని,తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.నా విజయంలో కీలక పాత్ర పోషించిన నాగోల్ కు చెందిన బిబిబిఏ ఆర్ త్రి బ్యాట్మెంటన్ కోచ్ లకు,కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# జైబాపు జై బీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125గాజులరామారం డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ అలాగే 128చింతల్ డివిజన్ అధ్యక్షులు పండరి రావు అద్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశం కార్యక్రమం ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా!!అవిజె జేమ్స్,సిద్దనోల సంజీవ రెడ్డి,బోయినివెంకటేష్ ,లక్మారెడ్డి,షైక్అహమ్మద్,నాగరాజ్,సతీష్ గఫ్ఫార్ అనిల్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు బాల్నే లలిత,నాగమణి,రెహానా బేగం శ్రీలత,కార్యకర్తలు పాల్గొన్నారు.


# భక్తిశ్రద్ధలతో దేవతామూర్తుల విగ్రహాలకు పూజలు

## అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగుతున్న నందిగామ పరిసరాలు..




**ప్రజావినికిడి,(నందిగామ):** నందిగామ మండల కేంద్రము పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రాంగణాలు ఆధ్యాంతం అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగుతున్నాయి. హరిహర పుత్రుడు అయ్యప్ప నూతన విగ్రహ పున ప్రతిష్ట పవిత్ర కార్యానికి శబరిమల అయ్యప్ప దేవాలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కంఠరు రాజీవరు తాంత్రి స్వామి శ్రీకారం చుట్టారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా స్వామివారి మహాకార్యాన్ని తిలకించడానికి షాద్నగర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులే కాకుండా.. శంషాబాద్, హైదరాబాద్.. అటు జడ్చర్ల, ఇటు మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాల నుండి తరలివచ్చారు. అయ్యప్ప భక్తుల తాకిడితో అయ్యప్ప దేవాలయ పరిసరప్రాంతం పండగ వాతావరణం లోఆధ్యాత్మికత చోటుచేసుకుంది.

# నవోదయ ప్రవేశ పరీక్షల్లో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్




**ప్రజావినికిడి,(జన్నారం):మార్చి 26:** 2025 నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో స్టేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు స్టేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దేవరకొండ అభిరామ్, రాథోడ్ భరద్వాజ్,దేవ విశ్వ సాయి తేజ్ కుమార్ అలాగే స్లేట్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఎం. అయాన్,బి.చిన్న, ఎస్. అఖిలేష్ యాదవ్ లు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏను శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘన విజయాన్ని వ్యక్తిగతంగా మా టీచర్ల బృందంతో కలిసి హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎందుకంటే వారి సహకారం ప్రోత్సాహం లేకుండా ఈ ప్రయాణం పూర్తయ్యేది కాదని, ప్రతి విజయానికి వెనక ఉన్న టీచర్ల శ్రమ విద్యార్థుల పట్టుదలతో పాటు తల్లిదండ్రుల మద్దతు ఉంటేనే ఫలితాలు సాధించగలమని అన్నారు. ఈ విజయం మాకు గర్వకారణమే కాదు బాధ్యతను కూడా గుర్తు చేస్తుందని అలాగే విద్యార్థులు ఇటువంటి మరిన్ని అవకాశాలు పొందేలా చేస్తూ గ్రామీణ విద్యారంగంలో మార్పుకు మార్గదర్శకం అవ్వాలనే సంకల్పాన్ని మరింత బలపరచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్లు శరీన్ ఖాన్, శ్యామ్ లాల్,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయం గా

## షాద్ నగర్ పటేల్ రోడ్..

**సర్దార్ పటేల్ బొమ్మ నుండి చటాన్ పల్లి రైల్వే గేట్ వరకు భారీ వాహనాలు తిరగటం వల్ల అధ్వానంగా మారిన రోడ్లు. -అందెల సందీప్ యాదవ్**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ అధికార పార్టీ నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని బీజేవైఎం జిల్లా కార్యదర్శి అందెల సందీప్ యాదవ్ విమర్శించారు ఆరు నెలల క్రితం స్వయాన మున్సిపల్ కమిషన్ గారికి 20వ వార్డు బిజెపి నాయకులు అందెల సందీప్ యాదవ్వినతి పత్రం అందజేయడం జరిగింది . గుంతల మయంగా మారిన పటేల్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులు కాలనీవాసులు తిరగాలంటే ఇబ్బంది పడుతున్నారని మున్సిపల్ కమిషన వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. దానికి స్పందించిన మున్సిపల్ కమిషన్ గారు పటేల్ రోడ్డుకి నిధులు మంజూరు అయినాయని త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేయబడతామని వివరించడం జరిగింది. ఆరు నెలలు గడిచిన పటేల్ రోడ్డు గురించి ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోవడంతో కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారని అందెల సందీప్ యాదవ్ తెలియజేశారు.పటేల్ రోడ్ లోని హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించే సమయానికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని లేని ఎడల కాలనీవాసులు తో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తానని సందీప్ యాదవ్ హెచ్చరించారు.

## శ్రీశ్రీశ్రీ రాజీవన్ తంత్రి స్వామి కి వీడ్కోలు పలికిన అయ్యప్ప స్వామి భక్తులు..



ప్రజావినికిడి,(శంషాబాద్): నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహాల పున ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి అనంతరం తిరుగు ప్రయాణంలో శంషాబాద్ ఎయిర్పోర్టులో శ్రీశ్రీశ్రీ రాజీవన్ తంత్రి స్వామి కి వీడ్కోలు పలికిన గిరీష్ నాయర్ గురుస్వామి,లక్ష్మయ యాదవ్ స్వామి,శేఖర్ రెడ్డి స్వామి,కుమారస్వామి గౌడ్ స్వామి,కొమ్ము కృష్ణ స్వామి,అశోక్ గౌడ్ స్వామి,అంజి యాదవ్,అనిల్ స్వామి,మార్గం రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించిన జైపూర్ ఎంపిఓ




**ప్రజావినికిడి,(మంచిర్యాల):** జైపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ 2020 హెల్ప్ డెస్క్ ను జైపూర్ ఎంపీఓ శ్రీపతి బాపూ రావు పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు 25 శాతం తగ్గింపుతో ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి ఓపెన్ ప్లాట్లు క్రమబద్ధీరించుకోవాలని ఎంపీఓ బాపూరావు సూచించారు.

## అభయరణ్యంలో వన్యప్రాణులకు నీటి కొరత రాకుండా చర్యలు

**ఇంధన్ పల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్**



**ప్రజావినికిడి, (మంచిర్యాల): జన్నారం,మార్చి 26,** కవ్వాల్ అభయారణ్యంలోని జన్నారం డివిజన్, అటవీ రేంజ్ లలో వన్యప్రాణులకు నీటి కోరత లేకుండా చర్యలు చేపట్టామని ఇందనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఇంజన్ పల్లి రేంజ్ పరిధిలోని రాయికుంట భర్తని పేట్ తదితర అటవీ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండడానికి సోలార్ సిస్టలతో నడిచే బోర్లను ఆయన పరిశీలించారు. అడవిలో విద్యుత్ సరఫరా సౌకర్యం ఉండదని, అడవిలో నివాసం ఉండే మూగజీవాల దాహం తీర్చడానికి విద్యుత్ తో పని చేసే బోర్లను ఏర్పాటు చేసి నీటి కొడత లేకుండా వన్యప్రాణులకు చూస్తున్నమని అటవీ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాంతం.. ఆధ్యాత్మికం

**వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..**

**శబరిమల ఆలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కంటారు రాజీవరు తాంత్రి స్వామి ఆయన బృందం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు..**

**పాల్గొన్న టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు గుడిపల్లి శ్రీనివాస్..మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్.. ప్రతాప్ రెడ్డి..**





ప్రజావినికిడి,(నందిగామ): ఆధ్యాత్మిక శోభతో షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం అయ్యప్ప దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. బుధవారం శబరిమల ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ కంటారు రాజీవరు తాంత్రి స్వామి ఆయన బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప,గణపతి, అమ్మవారు,నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమలు వైభవంగా కొనసాగాయి.అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు రావడంతో దేవాలయం కిటకిటలాడింది.షాద్ నగర్ నియోజకవర్గం అన్ని పార్టీల నాయకులతోపాటు అయ్యప్ప భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య





ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఆయన, భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ,"భక్తి, భగవంతుని మార్గంలో నడిపించే వెలుగు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సంపద,ఆరోగ్య భాగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.ఇదే సందర్భంలో, శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంతారు రాజు ప్రత్యేక పూజలు నిర్వహించడాన్ని భక్తులు సంతోషంగా స్వీకరించారు అని ఆయన అన్నారు. అయ్యప్ప భక్తులకు ఈ ఆలయం ఒక భక్తి కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మనోహర్ రెడ్డి,ప్రశాంత్ ముదిరాజ్ భూపాల్ చారి నరసింహ,హరి భూషణ్,వంశీ కృష్ణ,కుర్మయ్య, శివలింగం, మురళి,శ్రీనివాస్ చారి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి, కరెంట్ కష్టాల్లో అల్లాడుతున్న తెలంగాణ : కేటీఆర్



హైదరాబాద్,మార్చి26ప్రజావినికిడి,: ఒకవైపు నీటి కష్టాలు.. మరోవైపు కరెంట్ కోతలతో రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాపాలనలో ప్రగతి అధోగతిగా మారిందని తెలిపారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. వ్యవసాయం ఆగమైందని పేర్కొన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో పచ్చని పొలాలు మాయమైపోయాయని కేటీఆర్ అన్నారు. పంట చేలు పశువులకు మేతగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మాయమైన బోరు బం డ్లు.. 15 నెలల కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన మూలంగా గ్రామాల్లో సాగునీటి కోసం మళ్లీ బోరు బండ్లు ప్రత్యక్షమయ్యాయని అన్నారు. కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథతో ఇంటింటికి అందిన తాగునీళ్లు.. నేడు మళ్లీ తాగునీటి కోసం బోర్లు, బావులు, ట్యాంకర్లను ఆడబిడ్డలు ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నాడు ఎండాకాలంలో మత్తళ్లు దుంకిన చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు.. నేడు రైతన్నలపై కక్షగట్టిన కాంగ్రెస్ పాలనలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు వట్టిపోయాయని, పంటచేలు ఎండుతున్నాయని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువు అని మండిపడ్డారు.

# అప్సర హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**అప్సర అనే యువతిని అత్యంత దారుణంగా హతమార్చిన పూజారి సాయికృష్ణ**

**హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలో 2023 జూన్ 3న ఘటన**

**ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు**

**నిందితుడు సాయికృష్ణకు జీవితఖైదు విధిస్తూ తీర్పు**



హైదరాబాద్ మార్చి26ప్రజావినికిడి,: : సరూర్‌నగర్ పరిధిలో జరిగిన అప్సర హత్య కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పునిచ్చింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అప్సర (30) అనే యువతిని అత్యంత దారుణంగా హతమార్చిన పూజారి వెంకట సాయికృష్ణకు జీవిత ఖైదు విధించింది. ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు ఈ మేరకు బుధవారం నాడు తీర్పును వెల్లడించింది.

**అసలేం జరిగిందంటే...**

పూజారి సాయికృష్ణ పని చేసే ఆలయానికి వచ్చే క్రమంలో అప్సరకు అతడితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆ తర్వాత ఇద్దరు శారీరకంగా దగ్గరయ్యారు. దీంతో తనను పెళ్లి చేసుకోవాలని అప్సర తరచూ సాయికృష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొదలుపెట్టింది. అప్పటికే పెళ్లయి పిల్లలు ఉన్న సాయికృష్ణ ఆమెను ఎలాగైనా వదిలించుకోవాలని నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరుకు వెళ్దామని చెప్పి అప్సరను కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి శివారులోని గోశాల వైపు సీసీ కెమెరాలు లేని ప్రదేశానికి తీసుకెళ్లాడు. కారులోనే గాఢనిద్రలో ఉన్న అప్సర ముఖంపై ప్లాస్టిక్ కవర్‌తో కప్పి ఊపిరి ఆడకుండా చేసి చంపాలని చూశాడు. కానీ, ఆమె ప్రతిఘటించడంతో తన వెంట తెచ్చుకున్న బెల్లం కొట్టే రాయితో తలపై కొట్టడంతో అక్కడిక్కడే చనిపోయింది.

ఆ తర్వాత అప్సర మృతదేహాన్ని సరూర్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయం వెనుక ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో పడేశాడు. కూతురు కనిపించకపోవడంతో అప్సర తల్లి అరుణ... సాయికృష్ణతో కలిసి శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కానీ, సాయికృష్ణ వ్యవహరశైలిపై అనుమానంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. దాంతో నేరాన్ని అంగీకరించాడు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా కోర్టు ఈరోజు నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఆధారాలతో మరింత లోతుగా దర్యాప్తు

**పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతి... కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ మృతదేహాన్ని కొంతమూరు వద్ద గుర్తించినట్లు వెల్లడి**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు వెల్లడి**

**పోస్టుమార్టాన్ని వీడియో రికార్డింగ్ చేశామన్న ఎస్పీ నరసింహ కిషోర్**

**సోమవారం రాత్రి ప్రమాదం జరిగినట్లు గుర్తించామన్న ఎస్పీ**



రాజమహేంద్రవరంమార్చి26ప్రజావినికిడి,: పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంబంధించిన వివరాలను తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తిరుమలగిరి సమీపంలోని ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతదేహాన్ని రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు పక్కన నిన్న ఉదయం స్థానికులు గుర్తించారు. ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో చనిపోలేదని, ఆయనను హత్య చేశారని పాస్టర్లు ఆందోళనకు దిగారు.ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో ఎస్పీ నరసింహ కిషోర్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. రోడ్డు పక్కన మృతదేహం పడి ఉందని పోలీసులకు స్థానికులు సమాచారం అందించినట్లు తెలిపారు. మృతదేహం పక్కనే సెల్‌ఫోన్ గుర్తించారు. ఆయన ఫోన్ నుండి చివరి కాల్ రామ్మోహన్ ఆర్జేవైకి వెళ్లినట్లు గుర్తించారు. రామ్మోహన్‌కు ఫోన్ చేయగా వచ్చి మృతదేహాన్ని చూసి, పగడాల ప్రవీణ్ కుమార్‌దిగా గుర్తించారు.ప్రవీణ్ హైదరాబాద్‌లో ఉంటున్న విషయం తెలిసి, అక్కడ ఉంటున్న కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ప్రవీణ్ బావమరిది నిన్న వచ్చి అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేయడంతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌తో విచారణ జరిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు.డాక్టర్ల బృందంతో పోస్టుమార్టం చేయించామని, ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేయించామని వెల్లడించారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ ద్విచక్రవాహనంపై వెళుతున్నట్లు గుర్తించామని ఎస్పీ తెలిపారు. సోమవారం రాత్రి గం. 11.43 నిమిషాలకు రోడ్డు ప్రమాదం జరిగినట్లు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించామని తెలిపారు. సేకరించిన ఆధారాలతో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఎవరి దగ్గరైనా ఆధారాలు ఉంటే ఇవ్వాలని సూచించారు. పోస్టుమార్టం అనంతరం నిరసన తెలుపుతున్న వారిని ఒప్పించి మృతదేహాన్ని హైదరాబాద్‌కు పంపించామని వెల్లడించారు.

# కాళేశ్వరం ఎలా వినియోగించాలో చూపిస్తాం

**చేతగాకపోతే తప్పుకోవడం మేలు**

**దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం**

**ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీశ్ రెడ్డి**



సూర్యాపేట,మార్చి26ప్రజావినికిడి,: కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాలేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లె లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

# దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల

అమరావతి,మార్చి26ప్రజావినికిడి,:

పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం-2 పథకంలో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిం డర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.



# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మార్చి26ప్రజావినికిడి,: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.



# కొడాలి నానికి అస్వస్థత

**-గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స**

మార్చి26ప్రజావినికిడి,:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో దానికి చికిత్స కొనసాగుతోంది. మంగళవారం రాత్రి ఉన్నట్టుండి గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో ఆసుపత్రికి వెళ్ళారు. వైద్యపరీక్షల తర్వాత ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. కొడాలి నాని ఆరోగ్య పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారు. ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొడాలి నానిని మాజీ మంత్రి పేర్ని నాని పరామర్శించారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2019లో గుడివాడ నుండి ఎమ్మెల్యేగా 4వ సారి విజయం సాధించిన కొడాలి నాని వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేసే మంత్రుల్లో కొడాలి నాని ముందుండే వారు. ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లపై తీవ్ర పదజాలంతో కొడాలి నాని విరుచుకుపడేవారు. 2024 ఎన్నికల్లో పరాజయం తర్వాత ఆయన పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారన్న వార్తతో పార్టీ నేతలు, అభిమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.



# టూరిజం అభివృద్ధి ఎప్పటికీ అవసరమే

**ఆనాడు చెప్పిన మాటలను అపార్థం చేసుకున్నారు**

**రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్ల సదస్సులో సింఎం చంద్రబాబు సూచన**





అమరావతి,మార్చి26ప్రజావినికిడి,: టూరిజం అభివృద్ధి గురించి తాను ఆనాడు చెబితే ఎద్దేవా చేశారని, కానీ ఇప్పుడు అంతా గుర్తుకు చేసుకుని, తనవాదనకు బలం చేకూర్చారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చెప్పిన మాటలను 30 ఏళ్ల తర్వాత తెలంగాణ అసెంబ్లీలో గుర్తు చెయ్యడం సంతోషం అన్నారు. గతంలో ఏ ఇజం లేదు టూరిజం ఒక్కటే అని తాను మాట్లాడితే తీవ్ర విమర్శలు చేశారన్నారు.. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్నే ప్రస్తావించారు సీఎం.. టూరిజంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు..తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ కలెక్టర్ల సదస్సులో రెండో రోజు చర్చ జరిగింది.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో టూరిజంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రస్తావించారు.. ఇప్పుడు సమాజంలో ఏ ఇజం లేదు.. ఉన్నదంతా టూరిజమే అని నాడు చంద్రబాబు అనేవారు అంటూ చెప్పుకొచ్చారు కూనంనేని.. చంద్రబాబు నాడు ఇజంపై చెప్పిన మాటే నిజం అంటూ తెలంగాణ సభలో అభిప్రాయపడ్డారు ఎమ్మెల్యే కూనంనేని.. అయితే, పత్రికలో వచ్చిన ఆ వార్తను కలెక్టర్ల సదస్సుల్లో టూరిజం అంశంపై మాట్లాడుతూ ప్రస్తావించారు సీఎం చంద్రబాబు.. ఏ ఇజం లేదు అని నేను నాడు అంటే కమ్యునిస్టులు నాపై విరుచుకుపడ్డారు.. నాపై విమర్శలు చేశారు.. ఇప్పుడు తెలంగాణలో శాసన సభ్యుడు మాట్లాడతూ ఖర్చు లేని ఇజం టూరిజమే అంటూ నేడు స్టేట్‌మెంట్ ఇచ్చారు అని గుర్తుచేశారు.. తాను చెప్పిన మాటలను, తన ఆలోచనలను అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టింది అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు.. అయితే, ఇప్పుడు అంత సమయం లేదని.. త్వరగా ప్రాజెక్టులు తెచ్చి.. ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని సీఎం చంద్రబాబు న్నారు.. రాష్ట్రంలో ఇటు రాయలసీమ నుంచి అటు-ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్న చంద్రబాబు.. కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఎకనమీ పెరిగి.. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు.. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించే రంగం టూరిజం అని వ్యాఖ్యానించారు.. ప్రతి జిల్లాలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయని వాటికి అనుగుణంగా పనిచేస్తే టూరిజం పెద్ద ఉపాధి మార్గం అవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు..

# పిఠాపురం ఆర్వోబికి నిధులు

**థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్**

వెలగపూడి మార్చి26ప్రజావినికిడి,:

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. అలాగే నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. దీనిపై పవన్ స్పందిస్తూ%ొ% ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హామీ నెరవెరుతున్నందకు సంతోషంగా ఉందన్నారు..ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని%ొ% ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మెగాస్టార్ 'శంకర్ వరప్రసాద్'?
## దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్

మెగాస్టార్ చిరంజీవితో సినిమాపై దర్శకుడు అనిల్ రావిపూడి అప్‌డేట్ ఇచ్చారు. ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయిందని ట్వీట్ చేశారు. "చిరంజీవి గారికి నా కథలో పాత్ర 'శంకర్ వరప్రసాద్'ని పరిచయం చేశాను. ఆయనకు కథ బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు, త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకి శ్రీకారం" అని తన ట్వీట్‌లో అనిల్ రావిపూడి రాసుకొచ్చారు. కాగా, ఉగాదికి ఈ ప్రాజెక్టు పూజా కార్యక్రమాలు జరుపుకోనుందని సమాచారం. ఆ తర్వాత జూన్‌లో రెగ్యులర్ షూట్‌కు వెళ్తుందని తెలుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ మూవీ ఉంటుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఇక చిరు కూడా యువ దర్శకుడు వశిష్ఠ డైరెక్షన్‌లో చేస్తున్న విశ్వంభర మూవీ షూటింగ్ పూర్తి చేశారు. సో.. తన తర్వాతి ప్రాజెక్టుగా అనిల్ రావిపూడి చిత్రం షూటింగ్‌లో జాయిన్ అవుతారని సమాచారం. అలాగే శ్రీకాంత్ ఓదెలతో కూడా ఒక మూవీ చేయనున్నారు. కాగా, అనిల్ రావిపూడి ఈ ఏడాది సంక్రాంతికి విక్టరీ వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టడం విశేషం. దీంతో చిరు, అనిల్ కాంబోపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'ది ప్యారడైజ్' కౌంట్‌డౌన్ పోస్టర్..
## అదిరిపోయిన నాని రా అండ్ రస్టిక్ లుక్!



'దసరా' తర్వాత హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ది ప్యారడైజ్'. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇవాళ్టితో మూవీ రిలీజ్‌కు సరిగ్గా ఏడాది సమయం ఉన్నందున '365 రోజులు' అంటూ ఓ కొత్త పోస్టర్‌ను హీరో నాని తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో నాని ఒంటిపై చొక్కలేకుండా గన్ పట్టుకుని రగడ్ లుక్‌లో అదిరిపోయారు. ఇక ఇటీవల ఈ చిత్రం నుంచి 'రా స్టేట్‌మెంట్' పేరుతో ఓ వీడియోను విడుదల చేసింది చిత్రం యూనిట్. ఈ టైటిల్ కు తగ్గట్లుగానే ప్రచార చిత్రంలో వినిపించిన డైలాగ్స్, నాని లుక్, గెటప్ అన్నీ ఊరమాస్ గా ఉన్నాయి. ముఖ్యంగా రెండు జడలతో రా అండ్ రస్టిక్ లుక్ లో నాని కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా, ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారికంగా మూవీ టీమ్ ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లోనూ ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. తమిళ యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.

# డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది.వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది. ఈ నేపథ్యం చూస్తే, బాలీవుడ్‌లో ఆమె ప్రయాణం ప్రారంభమవకముందే ముగిసినట్టేనా అనే అనుమానాలు కలుగడం సహజం. గతంలో కొంతమంది సౌత్ బ్యూటీలు బాలీవుడ్ లో క్లిక్కయిన కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అలాంటిది ఫస్ట్ సినిమాకే 100 కోట్లు నష్టాలు రావడంతో అమ్మడిపై ఎవరు ఫోకస్ చేయరని కథనాలు వచ్చేశాయి. కానీ తాజాగా వస్తున్న ఓ వార్త మాత్రం ఆమె కెరీర్ పై కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్‌తో కీర్తి కలిసి నటించే అవకాశం ఉందట. ఇది తుది అఫీషియల్ కాకపోయినా, ఇందుకు సంబంధించి బాలీవుడ్ వర్గాల్లో చర్చ సాగుతోందని సమాచారం. రణబీర్ కపూర్ ప్రస్తుతం లవ్ అండ్ వార్, రామాయణం, ధూమ్ 4 వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఒక కొత్త ఎమోషనల్ లవ్ స్టోరీ కోసం నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని టాక్. ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెకు బాలీవుడ్‌లో రెండో అవకాశం లభించనుంది. ఈసారి మాత్రం బలమైన స్క్రిప్ట్, మల్టీ లేయర్డ్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశముంది. దక్షిణాదిలో తన ప్రూవన్ స్కిల్స్ ఉన్నప్పటికీ, బాలీవుడ్ ప్రేక్షకులకు కీర్తి సురేష్ నటన సరైన కాన్వాస్‌లో చూపించాల్సిన అవసరం ఉంది. రణబీర్ లాంటి వెర్సటైల్ నటుడితో కలిసి నటించడం ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తే ఆశ్చర్యం లేదు. ఇక బాలీవుడ్‌లో ఆమె మళ్లీ బౌన్స్ బ్యాక్ అవుతుందో లేదో చూడాలి.





# నవ్వులు పూయిస్తున్న మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్

నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ హీరోలుగా నటించిన 'మ్యాడ్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' పేరుతో మరో సినిమా వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. కొద్దిరోజుల క్రితం విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ కూడా ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది. 'లడ్డు గాడి పెళ్లి'తో ప్రారంభమైన ఈ ట్రైలర్‌లో మన హీరోలు చేసిన ఫన్ మామూలుగా లేదు. ట్రైలర్ చూసిన అభిమానులు 'మ్యాడ్' కంటే ఈ సినిమానే పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని కామెంట్ చేస్తున్నారు. ఇక కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. మార్చి 28వ తేదీన సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అది కూడా తెలుసుకోకుండా ట్రోల్ చేస్తున్నారు: విష్ణు



మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న మైథలాజిక్, ఫాంటసీ చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో విష్ణు ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలకు ఎంత మంచి స్పందన వచ్చిందో కొంత విమర్శలు కూడా వచ్చాయి. ముఖ్యంగా ఈ సినిమాలో చూపించిన లింగం ఆకారంపై పలువురు విమర్శలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు విష్ణు ఈ విషయంపై స్పందించారు.ప్రపంచంలో వాయు లింగం ఉన్న ఏకైక క్షేత్రం శ్రీకాళహస్తి అని.. అసలు శ్రీకాళహస్తి అనే పేరు ఎలా వచ్చిందో కూడా తెలుసుకోకుండా కొందరు విమర్శలు చేస్తున్నారని విష్ణు మండిపడ్డారు. గతంలో వచ్చిన సినిమాల్లో లింగాన్ని తమకు నచ్చిన విధంగా చూపించారని.. కానీ, తన సినిమాలో చూపించిన లింగాకారమే దేవాలయంలో ఉంటుందని పేర్కొన్నారు. ఒక ఆర్టిస్టు కొన్ని రోజుల పాటు శ్రమించి అక్కడి పూజారులతో మాట్లాడి లింగాన్ని డిజైన్ చేశారని.. దాని ఆధారంగానే మేము లింగాన్ని చూపించామని విష్ణు వెల్లడించారు.

# 'ఆర్‌సీ 16' నుంచి అదిరిపోయే బర్త్‌డే ట్రీట్!

### నేడు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆర్‌సీ 16' నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. నేడు చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ ను ఉదయం 9.09 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ మేరకు చెర్రీ "యుద్ధంలో నిర్భయుడు.. మనస్సులో కనికరం లేనివాడు.నేడు ఉదయం 9.09 గంటలకు కలుద్దాం" అంటూ ట్వీట్ చేశారు. ఇక ఈ చిత్రంలో చరణ్ సరసన కథానాయికగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీకి ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ పై వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.




# జపాన్ అభిమానుల ప్రేమకు తారక్ ఫిదా..



జూనియర్ ఎన్‌టీఆర్‌కు జపాన్‌లో మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. అక్కడ విడుదలైన తారక్ గత చిత్రాలు 'బాద్‌షా', 'ఆర్‌ఆర్‌ఆర్' మంచి వసూళ్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే 'దేవర' సినిమాను మేకర్స్ జపాన్‌లో ఈ నెల 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

ఈ సందర్భంగా జపాన్ వెళ్లిన ఎన్‌టీఆర్, దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో 'దేవర' ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో జపాన్ అభిమానుల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా ద్వారా పంచుకున్నారు. "మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుంచి సినిమా హాళ్లలో 'దేవర'ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను" అంటూ రాసుకోచ్చారు. ఇక దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే దాదాపు రూ.500 కోట్లకు పైగా కలెక్షన్స్ కూడా రాబట్టింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613